## క్లుప్తంగా

### విరాళం అందజేత



నర్మెట : మండల కేంద్రంలోని తెలుగు బాప్టిస్ట్ చర్చ్ రెండో అంతస్తు నిర్మాణానికి ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి రూ.లక్ష విరాళం ఇవ్వగా, శుక్రవారం ఉమ్మడి మండలాల కన్వీనర్ పెద్ది రాజిరెడ్డి చర్చి పాస్టర్‌కు అందజేశారు. ఎండి గౌస్, సర్పంచ్ కమలాకర్‌రెడ్డి, చింతకింది సురేష్ తదితరులు ఉన్నారు.

### నిధులు మంజూరు



జనగామ : మండలంలోని ఆయా గ్రామాల అభివృద్ధికి ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి రూ.25లక్షల నిధులు మంజూరు చేసినట్లు పీఏసీఎస్ చైర్మన్ నిమ్మతి మహేందర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. పెంబర్తి గ్రామ అభివృద్ధికి రూ.10 లక్షలు, శామీర్‌పేటకు రూ.4 లక్షలు, ఓబుల్‌కేశ్వాపూర్‌కు రూ.5 లక్షలు, సిద్దెంకి, యశ్వంతపూర్, ఎల్లంల గ్రామాలకు రూ.2 లక్షల చొప్పున ఎమ్మెల్సీ నిధుల నుంచి కేటాయించారని తెలిపారు. నిధులు మంజూరు చేసిన పల్లా రాజేశ్వర్‌రెడ్డికి ఎంపీపీ, జెడ్పీటీసీ, పీఏసీఎస్ చైర్మన్, సర్పంచ్‌లు ధన్యవాదాలు తెలిపారు. సేవెల్లి సంపత్, తమ్మిశెట్టి సతీష్, కొమ్ము రాజు ఉన్నారు.

### బీజేపీ నేతలను కలిసిన బీరప్ప



జనగామ : బీజేపీ ఆధ్వర్యంలో ఘట్‌కేసర్‌లో శుక్రవారం జరిగిన రాష్ట్ర కౌన్సిల్ సభ్యుల సమావేశంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బేజాటి బీరప్ప బీజేపీ నేతలను మర్యాద పూర్వకంగా కలిశారు. అఖిల భారత ఆర్గనైజింగ్ సెక్రెటరీ బీఎల్ సంతోష్, రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్, సునీల్ బన్సల్, అరవింద్ మీనన్, ఈటల రాజేందర్, కె.లక్ష్మణ్, డీకె అరుణ, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, అరవింద్‌ను మర్యాద పూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందజేశారు.

### విజయవంతం చేయాలి

రఘునాథపల్లి : జనగామలోని ప్రిస్టన్ గ్రౌండ్‌లో ఈ నెల 8న ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న భవన నిర్మాణ కార్మికుల గర్జన సభను విజయవంతం చేయాలని సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు పిలుపునిచ్చారు. మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం ప్రచార జాతా నిర్వహించారు.

### మండల కమిటీ ఎన్నిక



నర్మెట : భారతీయ జనతా పార్టీ మండల నూతన కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ధరావత్ రాజు, ఉపాధ్యక్షులుగా ధరావత్ వినోద్, కొన్నె రాజు, రాజబోయిన జహంగీర్, చెవుల రాజు, కార్యదర్శులుగా కొర్ర నరేష్, కాసర్ల సంతోష్, మేడబోయిన మధు, మెతుకు సిద్దులు, రామగుండం యాదగిరి, బానోత్ నర్సింహ, కోశాధికారిగా గద్ద రమేష్, సోషల్ మీడియా కన్వీనర్ కళ్యాణం మోహన్ బాషా, దళిత మోర్చా మండల అధ్యక్షుడిగా బిచ్చాల కొంరెల్లి ఎన్నికయ్యారు.

### 'వ్యాఖ్యలు సరికాదు'



తరిగొప్పుల : జనగామ టికెట్ దక్కకపోవడంతో ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి బీజేపీపై విషం చిమ్ముతున్నాడని ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్ శుక్రవారం అన్నారు. కేజీబీవీ ప్రారంభం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రధానిపై చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. ఎమ్మెల్యే మండలానికో బ్రోకర్‌ను ఏర్పాటు చేసుకొని భూకబ్జాలకు పాల్పడడం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. మోదీ కాలి గోటికి సరితూగని ముత్తిరెడ్డి ఆయనపై అనుచిత వ్యాఖ్యలు సరికాదని హెచ్చరించారు.

### పరామర్శ

నర్మెట : మండలంలోని ఇప్పలగడ్డ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న కానుగంటి సుకేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. కాగా సుకేష్ కుటుంబాన్ని శుక్రవారం ఎంపీపీ తేజావత్ గోవర్ధన్ రూ.10 వేలు, ఇప్పలగడ్డ సర్పంచ్ నీరటి రాణి సుధాకర్ రూ. 20 వేలు ఆర్థికసాయం చేసి, పరామర్శించారు.

# విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్ ప్రయోజనకరం

- ఎంపీపీ వరలక్ష్మి, ఆర్డీఓ మురళీకృష్ణ

రఘునాథపల్లి : సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన బ్రేక్ ఫాస్ట్ పథకం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని ఎంపీపీ మేకల వరలక్ష్మి, జనగామ ఆర్డీఓ మురళీకృష్ణ అన్నారు. శుక్రవారం మండలంలోని నిడిగొండ జెడ్పీ ఉన్నత పాఠశాలలో బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం ఆనంద్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎంపీపీ, ఆర్డీఓ పాల్గొని మాట్లాడారు. అల్పాహారంతో పేద విద్యార్థులకు పుష్టికరమైన ఆహారం లభించడంతో పాటు శారీరక, మానసిక ఎదుగుదల సక్రమంగా ఉటుందన్నారు. పౌష్టికాహార లోపాలు తొలగి డ్రాపౌట్స్ సమస్య తగ్గిస్తుందన్నారు. బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని నిర్వాహకులచే మెనూ ప్రకారం సమర్థవంతంగా అమలు చేయాలని వారు ఉపాధ్యాయులకు సూచించారు. సమావేశంలో మండల నోడల్ అధికారి రఘునందన్‌రెడ్డి, సీడీపీఓ ఫ్లోరెన్, సర్పంచ్ బిర్రు లక్ష్మినర్సింహులు, ఎంపీటీసీ తూడి కవిత, ఉప సర్పంచ్ బసాటి తానాజీ, ఎస్‌ఎంసీ చైర్మన్ మేడ స్వామి, మార్కెట్ డైరెక్టర్ మాల రాజు, గాదె సుధాకర్‌రెడ్డి, దామెర రమేష్, మడ్లపల్లి సునితరాధాకృష్ణ, తిప్పారపు బాబురావు, మైలారపు అంజనేయులు, తిప్పారపు రవీందర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



పాలకుర్తి: వావిలాల పాఠశాలలో అల్పాహారం ప్రారంభిస్తున్న ఎంపీపీ నాగిరెడ్డి తదితరులు

### సీఎం అల్పాహార పథకం ప్రారంభం

పాలకుర్తి : మండలంలోని వావిలాల గ్రామంలో అల్పాహార పథకాన్ని ఎంపీపీ నాగిరెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన అద్భుతమైన కార్యక్రమాల్లో ఇదొకటని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కమ్యూనిటీ మొబిలైజేషన్ ఆఫీసర్ మాట్లాడుతూ.. విద్యార్థులకు గుణాత్మక విద్యను పెంచడానికి ఎంతగానో తోడ్పడుతుందని అన్నారు. జిల్లా పంచాయతీ అధికారి రంగాచారి, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎం.డి మదార్, మహాత్మా హెల్పింగ్ హ్యాండ్ వ్యవస్థాపకులు గంట రవీందర్, ఎంఆర్‌ఓ వెంకటేశం, ఎంపీడీఓ అశోక్, సర్పంచ్ గంట పద్మ భాస్కర్, ఎంపీటీసీ నల్లపు మౌనిక



రఘునాథపల్లి : నిడిగొండలో.. ఎంపీపీ, ఆర్డీఓ

అశోక్, ఎస్‌ఎంసీ చైర్మన్ శీల లింగయ్య, కూన కుమార్, హెచ్‌ఎం పోతుగంటి నర్సయ్య, తండ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో 'డబుల్' ఇళ్లు పంపిణీ చేస్తాం

- జెడ్పీ స్టాడింగ్ కమిటీ చైర్మన్ రవి

స్టేషన్‌ఘన్‌పూర్ : మండలంలోని కొత్తపల్లిలో డబుల్ బెడ్రూం ఇళ్లను లబ్ధిదారులకు త్వరలో పంపిణీ చేస్తామని జెడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్, ఘన్‌పూర్ జెడ్పీటీసీ మారపాక రవి అన్నారు. శుక్రవారం డబుల్‌బెడ్రూం ఇళ్లను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా సదరు ఇళ్లను పరిశీలించి లబ్ధిదారులుగా ఎంపికై న వారితో మాట్లాడారు. స్థానిక ఎమ్మెల్యే రాజయ్య ప్రత్యేక చొరవతో కొత్తపల్లి గ్రామానికి 30 ఇళ్లను మంజూరు చేయించారన్నారు.అధికారులు ఇటీవల గ్రామసభలో లబ్ధిదారులను ఎంపిక చేశారన్నారు. ఇప్పటికే లబ్ధిదారులకు ఏ ఇళ్లు కేటాయించారనే విషయమై ఎంపిక పూర్తయిందని, అతిత్వరలో ఇళ్లను అందిస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ గోవిందు ఆనందం, ఎంపీటీసీ బెల్లపు వెంకటస్వామి, ఉపసర్పంచ్ ముక్కెర మహేందర్, వార్డు సభ్యుడు జోగు లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

#### వసతులు కల్పించాలి



మాట్లాడుతున్న మారపాక రవి

జనగామ రూరల్ : పట్టణంలోని చాకలి ఐలమ్మ నగర్ కాలనీలో వసతులు లేక స్థానికులు అవస్థలు పడుతున్నారని వెంటనే సదుపాయాలు కల్పించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 1,144 మందికి ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం పట్టాలివ్వడం జరిగింది. కానీ, అందులో కనీస వసతులు లేవని తక్షణం అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జోగు ప్రకాష్, గోపి, అజారుద్దీన్, కళ్యాణ లింగం, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# దయాకర్‌రావుపై విమర్శలు సరికాదు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

దేవరుప్పుల : కాంగ్రెస్ సంకల్ప యాత్ర పేరిట నీర్మాలలో చోటుచేసుకున్న ఘటన పునరావృతమైతే ఊరుకునేదీ లేదని బీఆర్‌ఎస్ మండల సమన్వయకర్త పల్లి సుందర్‌రామిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ హెచ్చరించారు. శుక్రవారం మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి వారు మాట్లాడారు. మూడు దశాబ్దాలుగా ప్రజాక్షేత్రంలో రాజకీయం చేస్తూ నిరంతరం ప్రజల అభ్యున్నతికి పాటుపడే మంత్రి దయాకర్‌రావుపై కాంగ్రెస్ నాయకులు స్థాయి మరిచి అర్థరహిత విమర్శలు చేస్తే సహించబోమన్నారు. విదేశాల్లో జీవించిన ఝాన్సీరెడ్డి హుందాతనంగా రాజకీయాలకొస్తే స్వాగతిస్తామే కానీ మంత్రి దయాకర్‌రావుపై విమర్శలు చేసే నైతికహక్కు లేదన్నారు. ఉద్యమాల గడ్డలో హింసాత్మక రాజకీయాలకు చోటులేదని హితవు పలికారు. సమావేశంలో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రామ్‌సింగ్, కొల్లూరి సోమన్న, బస్వ మల్లేష్, పీఏసీఎస్ మార్కెట్ డైరెక్టర్లు కొత్త జలంధర్‌రెడ్డి, నర్సింహ్ములు, అధికార ప్రతినిధి సుడిగెల హస్మంతు, నల్ల ఉమేష్, సోమనర్సయ్య, గడ్డం రాజు, కిష్టయ్య, చంద్రమౌళి, రుద్రరాజు తదితరులు పాల్గొన్నారు.

#### చెదురుతున్న రాజకీయ చదరంగం

గడగడపకూ కాంగ్రెస్ గ్యారంటీ కార్డుల ప్రచారం పేరిట నీర్మాలలో తలపెట్టిన సంకల్పయాత్రలో ఘర్షణ వాతావరణంతో ప్రశాంతత రాజకీయ చదరంగం చెదిరినట్టయింది.. నీర్మాలలో సభాస్థలి వద్ద కరెంటు కట్, మంత్రి ఎర్రబెల్లిపై విమర్శలు చేసే క్రమంలో బీఆర్‌ఎస్ నాయకుడు ఇంటి మల్లారెడ్డి ప్రశ్నించేందుకు ఉపక్రమించగా కాంగ్రెస్ శ్రేణులు కోపోద్రిక్తులై దాడికి పాల్పడగా మరో కార్యకర్త మేడ చిరంజీవి గాయపడ్డ ఘటన విదితమే. ఈ నేపథ్యంలోనే గురువారం రాత్రి సింగరాజుపల్లిలో జనగామ–సూర్యాపేట రహదారిలో కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు చించివేయడంతో మరింత ఉద్రిక్తతలకు దారితీసింది. తమపై అకారణంగా దాడులకు పాల్పడ్డారని బీఆర్‌ఎస్ నాయకులు, అనుమతి మేరకు సభ నిర్వహిస్తుండగా ఆటంకపర్చి ఘర్షణకు దారితీసిన విషయమై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీస్‌స్టేషనలో ఫిర్యాదు చేశారు. ఈ విషయమై ఎస్సై శ్రవణ్‌కుమార్‌ను వివరణ కోరగా.. నీర్మాల ఘటనలో బీఆర్‌ఎస్ నాయకులపై దాడి కేసు నమోదు చేశామని, సభ నిర్వాహణ ఆటంకంపై కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన ఫిర్యాదును విచారిస్తున్నట్టు తెలిపారు.

### సుందర్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి

దేవరుప్పుల : కోతుల నుంచి విముక్తి కోసం ఏల సోమసుందర్ తోడ్పాటును స్ఫూర్తిగా తీసుకోవాలని ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ ఎర్రబెల్లి ఉషాదయాకర్‌రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో సోమసుందర్ ఆధ్వర్యంలో కోతులను పడుతున్న కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. అనంతరం సుందర్‌ను అభినందించారు. సర్పంచ్ ఈదునూరి రమాదేవి, ఈదునూరి నరసింహ రెడ్డి, నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

#### ఘర్షణ వాతావరణం సృష్టించడం తగదు

శాంతియుతంగా కొనసాగే రాజకీయ వాతావరణంలో అధికార దాహం కోసం కాంగ్రెస్ ఘర్షణ వాతావరణం సృష్టించడం తగదని ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టు చైర్‌పర్సన్ ఉషాదయాకర్‌రావు అన్నారు. శుక్రవారం జనగామలో చికిత్స పొందుతున్న బాధితులు ఇంటి మల్లారెడ్డి, మేడ చిరంజీవిలను ఆమె పరామర్శించి నీర్మాలలో చోటుచేసుకున్న దాడులపై ఆరా తీశారు.

### ఈడబ్ల్యూఎస్ వరం

జనగామ : అగ్రవర్ణ పేదలకు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు వరంగా మారాయని రాష్ట్ర ఓసీ పేదల ఐక్యవేదిక కన్వీనర్ పుస్కూరి సోమేశ్వర్‌రావు శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్నో పోరాటల ఫలితంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు అమలు చేస్తున్నాయన్నారు.

### చర్య తీసుకోవాలి

చిల్పూరు : భూకబ్జా చేసి, అక్రమ రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిపై చర్య తీసుకుని తమకు న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు. మండల కేంద్రంలోని చిల్పూరుగుట్ట వద్ద శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడారు. తమకు తప్పుడు నోటీసులు పంపిస్తూ అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు. అధికారులు పూర్తి స్థాయిలో విచారించి తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు. సమావేశంలో రూపేష్, సత్యనారాయణ, మల్లేషం, లింగయ్య, లీలారాణి, నలిమెల కుమార్, తౌటి సునీల్, సారయ్య, నాగేందర్, హరికృష్ణ, జమ్మయ్య , సారంగపాణిలు ఉన్నారు.

### కార్యదర్శిపై ఫిర్యాదు

లింగాలఘణపురం : మండలంలోని క్లైం పంచాయతీ కార్యదర్శిపై శుక్రవారం కలెక్టర్, డీపీఓకు సర్పంచ్ తిప్పారపు ఈరమ్మ ఫిర్యాదు చేశారు. వార్డు సభ్యుడు శేఖర్, పీఏసీఎస్ డైరెక్టర్ గణేష్ ఉన్నారు.

### హుండీ లెక్కింపు

బచ్చన్నపేట : మండలంలోని కొడవటూర్ శ్రీ సిద్దేశ్వరాల హుండీ లెక్కించగా ఆదాయం రూ.2,62,453లు వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి చిందం వంశీ తెలిపారు. శుక్రవారం ఆలయ ఆవరణలో పర్యవేక్షణాధికారి ఆధ్వర్యంలో హుండీ లెక్కించారు. పూజారి ఓం నమశివాయ, సిబ్బంది చల్ల రాజేందర్‌రెడ్డి, మధు, లక్ష్మికాంత్‌రెడ్డి, గంగం భానుప్రకాష్ రెడ్డి, అర్చకులు పాల్గొన్నారు.

# 'ఆరు గ్యారంటీ'లు అమలు చేస్తాం

- కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్‌చందర్‌రెడ్డి

రఘునాథపల్లి : తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్‌చందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని మేకలగట్టు, గిద్దబండ తండా, ఎర్రగడ్డ తండా, ఆంధ్ర తండా, పొట్టిగుబ్బటి తండా, రామరాయనిబంగ్లాలో కాంగ్రెస్ పార్టీ అమలు చేయబోయే గ్యారంటీ స్కీములను ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జగదీష్‌చందర్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీతోనే సంక్షేమం సాధ్యమని, అధికారంలోకి రాగానే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో



పథకాలను వివరిస్తున్న జగదీష్‌చందర్‌రెడ్డి

తెలంగాణ ఇచ్చిన సోనియాకు ప్రజలందరూ అండగా ఉండాలని ఆయన పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, నాయకులు గాదె రమేష్, ఎంపీటీసీలు భిక్షపతి నాయక్, పేర్ని ఉషారవి, అల్లిబిల్లి కృష్ణ, కావటి భాస్కర్‌యాదవ్, జీడికంటి రాజ్‌కుమార్, కర్నె అశోక్, తోటకూరి రమేష్, కొమురయ్య, గోపగోని నారాయణ, సీతారం, వెంకట్, ఉడుత గోపాల్, శ్రీహరి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# జీవాలతో గొల్లకురుమలకు ఉపాధి

జఫర్‌గఢ్ : ప్రభుత్వం అందజేస్తున్న సబ్సిడీ జీవాలతో గొల్ల కురుమలకు ఎంతో ఉపాధి లభిస్తోందని ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఎడ్ల వెంకటస్వామి పేర్కొన్నారు. ఎమ్మెల్సీ కడియం శ్రీహరి ఆదేశాల మేరకు మండలంలోని రఘునాథ్‌పల్లి గ్రామంలో రెండో విడత మంజూరైన 12 యూనిట్ల గొర్రెలను వెంకటస్వామి లబ్ధిదారులకు శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గొల్ల కురుమలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. స్థానిక పశువైద్యాధికారి మౌనిక, లబ్ధిదారులు పాల్గొన్నారు.

#### నగదు బదిలీ చేయాలి

జనగామ రూరల్ : గొర్రెల పంపిణీలో నగదు బదిలీ చేయాలని జీఎంపీఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సాదం రమేష్, మోటే దేవేందర్ డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని బీరప్పదేవాలయం వద్ద జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. గొర్రెల పంపిణీలో అక్రమాలకు చోటు లేకుండా నగదు బదిలీ ఎంతో అవసరం అన్నారు. జిల్లా వ్యాప్తంగా 4,500 మందికి గొర్రెలు పంపిణీ చేయాల్సి ఉందన్నారు. 2,700 మంది డీడీలు తీస్తే కేవలం 365 మందికి మాత్రమే ఇచ్చారన్నారు. సమస్యల పరిష్కారానికి పశు సంవర్థక శాఖ డైరెక్టర్ కార్యాలయ ముట్టడి చేయనున్నట్లు వారు తెలిపారు. గొల్ల కురుమలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో కర్రె కృష్ణ, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



గొర్రెలు అందజేస్తున్న ఎడ్ల వెంకటస్వామి

### వైద్యశిబిరం

తరిగొప్పుల : మండలంలోని అంకుషాపూర్‌లో శుక్రవారం వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురికి వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. పల్లె దవాఖాన వైద్యురాలు గాయత్రి, శ్రీను, పద్మ, మల్లయ్య, ఏఎన్‌ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

#### రేపు ఉచిత వైద్యశిబిరం

బచ్చన్నపేట : మండలంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో రేపు(ఆదివారం) ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు శుక్రవారం వివేకానంద సేవా సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి దొంతుల శేఖర్ అన్నారు. వివరాలకు కొత్తపల్లి శ్రీనివాస్ 98493 85895 నంబర్‌లో సంప్రదించాలని తెలిపారు.

### ఓటర్ స్లిప్‌ల పంపిణీ

బచ్చన్నపేట : మండలంలో ఓటరు గుర్తింపు కార్డులపై ఉన్న ఎపిక్ నంబర్లు మార్పు చేసినట్లు దానికి సంబంధించిన స్లిప్‌లను బీఎల్‌ఓలు అందించడం జరుగుతుందని తహసీల్దార్ విశాలాక్షి తెలిపారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ.. మండలంలోని అన్ని గ్రామాల బీఎల్‌ఓలు సంబంధిత ఓటర్లకు స్లిప్‌లు అందిస్తారన్నారు. అందులో పాత కార్డు నంబర్, అలాగే కొత్త కార్డు నంబర్‌లను కూడా ముద్రించడం జరిగిందన్నారు. కొత్త ఎపిక్ కార్డు నంబర్‌తోనే గుర్తింపు కార్డు తీసుకునే అవకాశం ఉందన్నారు. ఆమె వెంట మండల ఆర్‌ఐలు భగత్‌రెడ్డి, ఆంధ్రయ్య, సీనియర్ అసిస్టెంట్ సుమన్ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

# సబ్బండ వర్గాల అభ్యున్నతికి కృషి



జనగామ: 20వ వార్డులో బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తున్న కౌన్సిలర్ జూకంటి లక్ష్మి



చిల్పూరు: చిన్నపెండ్యాలలో.. లింగారెడ్డి

దేవరుప్పుల : రాజకీయాలకతీతంగా సబ్బండ వర్గాల అభ్యున్నతికి సముచిత గౌరవం ఇస్తూ సంక్షేమ పథకాలు అందించేందుకు బీఆర్‌ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపీపీ బస్వ సావిత్రి అన్నారు. శుక్రవారం సీతారాంపురంలో మంత్రి సహకారంతో మంజూరైన నిధులతో పద్మశాలి కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన అనంతరం గ్రామ పంచాయతీ వద్ద బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. సర్పంచ్ రెడ్డిరాజుల రమేష్, ఉపసర్పంచ్ యాకుబ్ పాషా, పద్మశాలీ సంఘం ప్రతినిధులు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

చిల్పూరు : మండలంలోని చిన్నపెండ్యాల, వంగాలపల్లి, లింగంపల్లి, పల్లగుట్ట గ్రామాల్లో శుక్రవారం బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు మామిడాల లింగారెడ్డి, అరూరి ప్రణీతప్రదీప్, ఏదునూరి రవీందర్, బొట్టు మానస, ఎంపీటీసీలు తాళ్లపల్లి ఉమసమ్మయ్య, పాశం శిరీషసురేష్ అందజేశారు.

స్టేషన్‌ఘన్‌పూర్ : మండలంలోని తాటికొండలో శుక్రవారం మహిళలకు బతుకమ్మ చీరలను వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ చల్లా ఉమాసుధీర్‌రెడ్డి, ఉపసర్పంచ్ మారపాక రాములు, వార్డు సభ్యులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని ఛాగల్లులో శుక్రవారం మహిళలకు బతుకమ్మ చీరలను సర్పంచ్ పోగుల సారంగపాణి పంపిణీ చేశారు.

#### జనగామ పట్టణంలో..

జనగామ : పట్టణంలోని 20వ వార్డు కుర్మవాడలో కౌన్సిలర్ జూకంటి లక్ష్మిశ్రీశైలం, 30వ వార్డులో కౌన్సిలర్ బొట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. వార్డు మహిళలు పాల్గొన్నారు.

#### కిట్ల పంపిణీ

బచ్చన్నపేట : మండలంలోని బోనకొల్లూర్ సర్పంచ్ మీస ఐలుమల్లయ్య శుక్రవారం గ్రామంలోని యువకులకు క్రీడా వస్తువులు అందజేశారు. కార్యక్రమంలో జీపీ సతీష్‌రెడ్డి, నాయకులు మీస శ్రీనివాస్, రవి, గాల్‌రెడ్డి, మహేందర్ పాల్గొన్నారు.

#### కిట్లు, బతుకమ్మ చీరలు..

నర్మెట : మండలకేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో సర్పంచ్‌లు పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో శుక్రవారం బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. కాగా మల్కపేట, మచ్చుపహాడ్, సూర్యబండ తండా ఇసుక బాయితండాలలో యువతకు క్రీడా కిట్లను అందజేశారు.

## సంక్షిప్త సమాచారం

#### నియామకం

చిల్పూరు : మండలంలోని మల్కాపూర్ గ్రామానికి చెందిన ఎడ్ల రాజు, బోగం తిరుపతిలకు మాల పరిరక్షణ వేదిక కమిటీలో సముచిత స్థానం దక్కింది. శుక్రవారం హైదరాబాద్‌లో సంఘం కమిటీ హాలులో రాష్ట్ర అధ్యక్షుడు వల్లమల్ల శ్రీనివాస్ కమిటీలను ప్రకటించి, రాష్ట్ర కార్యదర్శిగా ఎడ్ల రాజు, జిల్లా అధ్యక్షుడిగా బోగం తిరుపతిలను నియమించారు.

#### కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులుగా..

రఘునాథపల్లి : మండలంలోని మూడు గ్రామాల్లో కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులను నియమించినట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్ శుక్రవారం తెలిపారు. గబ్బెట అధ్యక్షుడిగా బండి వెంకటేష్, అశ్వరావుపల్లి అధ్యక్షుడిగా తూరు గొండ స్వామి, ఎర్రగడ్డతండాకు భద్రు నాయక్‌ను పార్టీ కార్యకర్తల సమక్షంలో నియమించినట్లు పేర్కొన్నారు.

#### క్షీరాభిషేకం

చిల్పూరు : ములుగు జిల్లాలో కేంద్ర గిరిజన విశ్వవిద్యాలయం (సమ్మక్క–సారలమ్మ) పేరిట ఏర్పాటు చేస్తామని ప్రకటన చేయడాన్ని హర్షిస్తూ మండలంలోని దేశాయితండాలో శుక్రవారం మోదీ చిత్రపటానికి బీజేపీ నాయకులు క్షీరాభిషేకం చేశారు.

#### బ్యాంక్ సేవలపై అవగాహన

జనగామ రూరల్ : బ్యాంక్‌లు అందించే వివిధ సేవలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని ఏపీజీవీబీ జనగామ -2 బ్రాంచ్ మేనేజర్ చంద్రజ్యోతి అన్నారు. పట్టణంలో శుక్రవారం విధి నాటకం ద్వారా స్థానికులకు అవగాహన కల్పించారు. ప్రధానమంత్రి జీవన్ జ్యోతి, సురక్ష బీమా, అటల్ పెన్షన్, ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్, గోల్డ్‌లోన్, రైతు రుణాలు, వాహన లోన్, పంట రుణాలు, డ్వాక్రా రుణాలు, సైబర్ నేరాలు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏజెంట్ రవికుమార్, కళాబృందం సభ్యులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

#### మత్స్యకారుల ఆందోళన



జనగామ : జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘ అడ్‌హక్ కమిటీ ఎన్నికల్లో క్యాంపు రాజకీయాలను నిరసిస్తూ పలువురు మత్స్య సొసైటీ కార్మికులు, నాయకులు శుక్రవారం ఎస్‌ఎంఆర్ గార్డెన్ సమీపంలో ఆందోళనకు దిగారు. శాసన మండలి చైర్మన్ బండా ప్రకాష్ కనుసన్నల్లో క్యాంపు రాజకీయం నడిచిందని, చిన్నపాటి ఎలక్షన్‌కు ఇంతటి రాద్ధాంతం ఎందుకని నినాదించారు. ట్రాఫిక్ ఎస్సై తిరుపతి ఆధ్వర్యంలో నిరసన కారులను బుజ్జగించి, ఆందోళన విరమింప జేశారు.

#### సన్మానం

పాలకుర్తి : మండలంలోని ఈరవెన్ను గ్రామానికి చెందిన జవ్వాజి నీలమ్మ–సోమయ్య కుమారుడు అశోక్ పోలీస్ ఉద్యోగం సాధించినందుకు శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బిర్రు సోమసోమేశ్వర్, కొమురోజు సోమరాజు, సత్తిరెడ్డి తదితరులు ఉన్నారు.

#### విద్యాజ్యోతి డిగ్రీ, పీజీ కళాశాలలో..

స్టేషన్‌ఘన్‌పూర్ : విద్యాజ్యోతి డిగ్రీ, పీజీ కళాశాలలోని మిలిటరీ డిఫెన్స్ అకాడమీలో శిక్షణ పొందిన యువత దేశ సేవకోసం సత్తా చాటుతున్నారని కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ థామస్‌కిరణ్ అన్నారు. స్థానిక మిలిటరీ డిఫెన్స్ అకాడమిలో శిక్షణ పొంది భారత సైనికా దళం, రాష్ట్ర పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఉద్యోగ ఫలితాలలో వివిధ విభాగాలలో ఉద్యోగాలు సాధించిన వారికి మిలిటరీ డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో శుక్రవారం సన్మానం చేశారు.

#### సైకిల్ యాత్ర

రఘునాథపల్లి : చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసనగా సాంస్కృతిక విభాగం రాష్ట్ర నాయకుడు ఎస్‌కె రాజు శుక్రవారం రఘునాథపల్లి మండలం నుంచి రాజమండ్రి వరకు సైకిల్ యాత్ర చేపట్టారు. మండల అధ్యక్షుడు బొక్క చంద్రబాబు సైకిల్ యాత్రకు జెండా ఊపి ప్రారంభించారు.

#### జన్మదిన వేడుకలు

రఘునాథపల్లి : సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు పోకల శివకుమార్ జన్మదిన వేడుకలను బీఆర్‌ఎస్ పార్టీ మండల ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి శివకుమార్‌ను శాలువాలతో సత్కరించి స్వీట్లు తినిపించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వారాల రమేష్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ నామాల బుచ్చయ్య, నాయకులు ఉన్నారు.

### గెలుపునకు కృషి చేయాలి

తరిగొప్పుల : పల్లా రాజేశ్వర్‌రెడ్డి పాలనతో జనగామ మరో సిద్దిపేట కావడం ఖాయమని బీఆర్‌ఎస్ పార్టీ అధికార ప్రతినిధి చిలువేరు లింగం అన్నారు.జనగామ ఎమ్మెల్యే టికెట్ పల్లా రాజేశ్వర్‌రెడ్డికి అనధికారికంగా లైన్ క్లియర్ కావడంతో ఆయన అభిమానులు శుక్రవారం మండలకేంద్రం ప్రధాన కూడలి వద్ద బాణసంచా కాల్చి సంబురాలు జరుపుకున్నారు.